ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 01 జూన్, 2025 | పేజీలు : 06

## సమష్టి కృషితోనే సరస్వతి పుష్కరాలు విజయవంతం



మెయిన్‌లో

# 3 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** జూన్ 3 నుంచి మెదక్ జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికతో నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, జూన్ 3 నుండి 20 వరకు జరిగే రెవెన్యూ సదస్సులపై పంచాయతీ సెక్రటరీలకు షెడ్యూల్ పంపడం జరిగిందని ఒకరోజు ముందుగానే సంబంధిత గ్రామంలో టామ్ టామ్ చేయించేలాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముందుగా స్వీకరించిన దరఖాస్తులను సబ్జెక్టులవారిగా విభజించుకోవాలని తద్వారా వేగవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. తహాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది సంబంధిత గ్రామాలకు వెళ్లి ప్రజల భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించాలన్నారు. ఆయా గ్రామాల భూ రికార్డులు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని తెలియజేశారు. నిర్దేశించుకున్న లక్షాలను నిర్ణీత సమయంలో గానే పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

# గ్రామదేవతల ఆశీస్సులతో సుభీక్షంగా ఉండాలి

### ఆలయాల అభివృద్ధికి నా సంపూర్ణ సహకారం ఉంటుంది

### రేవంత్‌రెడ్డి సర్కార్‌వి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంత సుబీక్షంగా.. కాళేశ్వరం జలాలతో చెరవులుమత్తల్లు దుంకుతున్నాయని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణం 1వ వార్డులో లింగారెడ్డిపల్లి గ్రామదేవతల ప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ అమ్మవార్లకు మంచి పూజలు చేయాలన్నారు. దేవుని మీద మనస్సు పెట్టి పూజలు చేయటం ముఖ్యమన్నారు. లింగారెడ్డిపల్లిలో గ్రామంలో మున్సిపల్‌లో కలిసినాక ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఆలయాల అభివృద్ధికి నా సంపూర్ణ సహాకారం ఉంటుందన్నారు. గ్రామంలో వనదుర్గాదేవి.పెద్దమ్మతల్లి మహాంకాళి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నారాయణరావుపేట మండలం గుర్రాల గొంది గ్రామంలో జరిగిన మహాంకాళీ అమ్మవారి ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మాటాలు ఎక్కువ చేతలు తక్కువ అన్నారు. రుణామాఫీ అందరికి అయిందని అబద్దాలు చెపుతున్న రేవంత్‌రెడ్డి,అబద్దాలు కూడ నిర్భయంగా చెపుతున్నారన్నారు. ఏ ఊర్లో అయిన వందశాతం రుణమాపీ జరిగిత ముక్కు నెలకు రాస్తా అని సవాల్ విసిరితే సిఎం రేవంత్‌రెడ్డి ముఖం చాటేసారన్నారు. వానకాలం,యాసంగి రైతుబంధు ఎగ్గొట్టారన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉందన్నారు. కెసిఆర్ హయాంలో 40 లక్షల ఉన్న భూమి ఇప్పుడు 20 లక్షలకు కూడ ఎవ్వరు కొనుగోలు చేయటం లేదన్నారు. ప్రజలకు పాలేంటి, నీలేంటి అర్థమయిందన్నారు. మాట మీద నిలబడేవారు ఎవ్వరు, ఉత్తమాటలు చెప్పేవారు ఎవ్వరు అని ప్రజల మదిలో ఉందన్నారు. ప్రజలకు మళ్లీ మంచిరోజులు వస్తాయన్నారు.

# పండుగ వాతావరణంలో... రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**ప్రజాపక్షం/పరకాల :** పండుగ వాతావరణం లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుందామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో జరుపుకుందామని,దానికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో సంక్షేమ పథకాల వివరాలు,ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని అన్నారు.అలాగే పరకాల

తరువాయి 2లో



# పుష్కర సన్మానంలో జర్నలిస్టులకు గుర్తింపేది..?



### పుష్కరాలను ప్రపంచానికి చాటి చెప్పారని పొగుడుతూనే అవమానాలు..

### రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల వార్తలను బహిష్కరించే ఆలోచనలో జర్నలిస్టులు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమ క్షేత్రం కేంద్రంగా మే 15 నుండి 26 వరకు జరిగిన సరస్వతీ పురస్కారాల విజయోత్సవ సన్మాన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. శనివారం జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే సమక్షంలో నిర్వహించిన విజయోత్సవ సన్మాన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులకు, ఉద్యోగులకు జ్ఞాపకతో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నప్పటికీ గత రెండు మూడు నెలల నుంచి కాళేశ్వరం కేంద్రంగా సాగుతున్న సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనుల మొదలుకొని పుష్కరాలు ముగింపు వరకు ప్రతి కార్యక్రమాన్ని విస్తృతంగా కవరేజ్ చేసిన జర్నలిస్టుల మాత్రము సన్మానానికి దూరం పెట్టారు. కేవలం జర్నలిస్టు మిత్రులు అని చెప్పి మంత్రితో ఫోటో దింపి వదిలేశారు. కనీసం పుణ్యక్షేత్రంలో రెండు, మూడు నెలల నుంచి జరుగుతున్న పుష్కరాల అభివృద్ధి పనులపై విస్తృత ప్రచారం కల్పించి, 12 రోజులపాటు

తరువాయి 2లో

# చిరుధాన్యాలతో అనేక లాభాలు

## మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** చిరుధాన్యాలు (మిల్లెట్స్) ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా అనేక లాభాలు చేకూరి వ్యాధులు దరిచేరవని మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ అన్నారు. శనివారం సాయంత్రం హనుమకొండ కనకదుర్గ కాలనీ పార్కులో రికార్డ్ మిల్లెట్ హబ్ వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. హబ్ నిర్వాకులు కుసుమ సురేష్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి మిల్లెట్ సాగు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మిల్లెట్ కుకింగ్ ఎక్స్పెర్ట్ కుసుమ కవిత మాట్లాడుతూ ఆరోగ్యం మహిళ చేతుల్లో ఉందని వారు పోషక విలువలతో కూడిన చిరుధాన్యాల వంటలు కుటుంబానికి అందించాలని, ఈ మిల్లెట్స్ వంటల విధానానికి సలహాలు సూచనలకు తనను 9100373129 నెంబర్ లో సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి ఆర్ ఎస్ విద్యార్థి, ఆర్తి సంపత్ కుమార్, కమలాకర్ పాల్గొన్నారు. పాల్గొన్న వారందరికీ చిరుధాన్యాలతో త తయారు చేసిన వివిధ రకాల స్వీట్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ తో కలిసి మిల్లెట్స్ కరపత్రాలను ఆవిష్కరించారు.

# కిరాణం జనరల్ స్టోర్స్‌ను ప్రారంభించిన ఝాన్సిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీలక్ష్మి కిరాణం జనరల్ స్టోర్స్‌ను శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా వ్యాపారాలు గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు నాగయ్య, నాయకులు భార్గవ్, రమేష్, యాకయ్య, భాస్కర్, ఆదినారాయణ, పుల్లయ్య, మదార్, అంజన్న, కృష్ణమూర్తి, ఎల్లయ్య, యాకాంతరావు, భాస్కర్, ఐలేష్, రమేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రసాద్, సోమేశ్వర్, కృష్ణమూర్తి, రఘు, రవీందర్, భరత్‌కుమార్, వెంకన్న, మల్లేష్, తదితరులున్నారు.

# నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## గణపురం ఎస్ఐ రేఖ అశోక్



**ప్రజాపక్షం/గణపురం:** రైతులకు నకిలీ,నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గణపురం మండల వ్యవసాయ అధికారి ఐలయ్య మరియు ఎస్సై అశోక్ హెచ్చరించారు. గణపురం మండల కేంద్రం లోని పలు ఫర్టిలైజర్, విత్తన విక్రయ దుకాణాల్లో పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు శనివారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దుకాణాల్లో పత్తి విత్తనాల నిల్వలు, విత్తన కంపెనీలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. లూజ్, అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు తప్పనిసరిగా కొనుగోలు రసీదు ఇవ్వాలని సూచించారు. బిజీ 3 విత్తనాలు, లూజ్ పత్తి విత్తనాలు కొనుగోలు చేయరాదని ఎవ్వరైనా అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కళ తప్పిన సరస్వతీ పుష్కర తీరం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఇటీవల 12 రోజుల పాటు కొనసాగిన సరస్వతీ పుష్కరాల సందర్భంగా నిత్యం లక్షలాదిగా తరలివచ్చిన భక్తుల పుణ్యస్నానాలతో పాటు అదుర్స్ సెట్టింగులతో కళకళలాడిన సరస్వతీ పుష్కర ఘాట్ తీరం నేడు కళావిహీనంగా మారి వెలవెలబోతుంది.సరస్వతీ పుష్కరాలు కొనసాగిన సమయంలో లక్షలాదిగా చేరుకున్న పుష్కర భక్తులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న త్రివేణి సంగమ తీరం సరస్వతీ పుష్కరాలు ముగియడంతో నేడు పశువుల సంచారం కొనసాగుతు కళావిహీనంగా మారింది.



# బిజెపి సీనియర్ నేత ఏకాంబరం మృతి పార్టీకి తీరని లోటు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రానికి చెందిన పాండవుల ఏకాంబరం అకాల మరణం బీజేపీ పార్టీకి తీరనిలోటు అని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ తెలిపారు. శనివారం మృతి చెందిన పాండవుల ఏకాంబరం పార్థివదేహానికి బీజేపీ శ్రేణులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీమాన్ మాట్లాడుతూ 1992లో అయోధ్యలో జరిగిన కరసేవలో తొర్రూరు నుండి పాల్గొన్న వారిలో పాండవుల ఏకాంబరం ఒకరని చెప్పారు. కళాశాల విద్యార్థిగా ఏబీవీపీని తొర్రూరు పట్టణంలో పరిచయం చేసి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్వహించారని అన్నారు. సీనియర్ నాయకులు పడిశె రాజేందర్, బీజేపీ జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేశ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు దాన్ని కాలిస్తే అది నీ జీవితాన్ని కాలుస్తుంది



**ప్రజాపక్షం/నెక్కొండ:**సిగరెట్ ను నువ్వు కాలిస్తే అది నీ జీవితాన్ని కాలుస్తుంది ఇది పెద్దలు ఎన్నో సందర్భాలలో ధూమపానానికి దూరంగా ఉండాలని చేసిన వాక్యాలు మే 31 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఒక్కరోజైనా ధూమపాన ప్రియులు ధూమపానాన్ని నిషేధిస్తే బాగుంటుందనేది ధూమపాన వ్యతిరేక వర్గాల అభిప్రాయం, ప్రభుత్వాలు దేశాలు పొగాకు నిషేధం అంటూనే ఆ ఉత్పత్తులను వ్యాపార ధోరణిలో ప్రోత్సహిస్తూ ఉన్నారు. కొందరి కైతే ఉదయాన్నే ధూమపానం చేయకపోతే మూత్ర విసర్జన మలవిసర్జన కావు అని మద్యపాన బీరు బహిరంగంగానే చెబుతుంటారు అలా మనిషి జీవితంలో మమేకమై పోయిన ధూమపానాన్ని నిషేధించడం ప్రభుత్వాలకు ధూమపాన ప్రియులకు సాధ్యం కాదేమో ఇది జగమెరిగిన సత్యం.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఇటీవల జరిగిన సరస్వతీ పుష్కరాల సందర్భంగా విశేష సేవలు అందించినందుకు కాళేశ్వరం గ్రామానికి చెందిన చె మ్మాల సుధీర్ అనే యువకుడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించి నిత్యావసర సరుకులతో పాటు మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. సరస్వతీ పుష్కరాల సందర్భంగా లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులతో పేరుకుపోయిన చెత్తచెదారాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి భక్తులకు,స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య కార్మికులు సేవలు ప్రశంసనీయమని సుధీర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, వెన్నపురెడ్డి రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలోనిఅర్హులైన లబ్ధిదారులకు జూన్ 2వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు,నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు.అలాగే సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకు రూ 500 బోనస్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ, ఎల్ఓసి వివరాలు, తదితర సంక్షేమ పథకాల వివరాలను ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# పుష్కర సన్మానంలో జర్నలిస్టులకు గుర్తింపేది..?

(మొదటి పేజీ తరువాయి)

సాగిన పుష్కరాల కవరేజిని రాత్రింబవళ్లు తేడా లేకుండా కవర్ చేసిన జర్నలిస్టులను మాత్రం మంత్రి, జిల్లా అధికార యంత్రాంగం విస్మరించారు. పుష్కర సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వం తమ వివక్షతను చాటుకుంది. చివరకు ఉద్యోగులకు, అధికారులకు, నాయకులకు అందించిన ఏ కార్యక్రమాన్ని కూడా జర్నలిస్టులకు వర్తింప చేయకపోవడంపై జిల్లా జర్నలిస్టులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. ప్రతి కార్యక్రమంలో జర్నలిస్టులపై ప్రభుత్వ, అధికారుల వివక్షత కొనసాగుతూనే ఉంది. ఆగస్టు 15 ,జనవరి 26, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ప్రభుత్వ ఉత్తమ ఉద్యోగులతో పాటు ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు అందజేసింది. గతంలో ఈ మూడు విభాగాలలోను జర్నలిస్టు మిత్రులకు అవకాశం కల్పించేది. ఆ సత్కార్యాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం. ఎప్పటికప్పుడు మన జిల్లా కదా అని సర్దుకుపోతున్నప్పటికీ జర్నలిస్టులపై వివక్షత నానాటికి పెరిగిపోవడంతో రానున్న జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వార్తలను బహిష్కరించాలనే ఆలోచనలోజర్నలిస్టులు ఉన్నారు.

# సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని శివ యాడ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు నడిగడ్డ శైలజ అన్నారు. శివయాడ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడిగడ్డ శివాని వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం డివిజన్ కేంద్రంలోని అనాథ ముస్లిం మదర్సాలో నిర్వహించారు. ట్రస్టు గౌరవ అధ్యక్షులు జలకం శ్రీనివాస్, ట్రస్టు ప్రధాన కార్యదర్శి నడిగడ్డ శ్రీశాంత్‌లతో కలిసి ముస్లిం అనాథ విద్యార్థులకు బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడపించడంలో స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సౌకర్యాల కల్పన, విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశంసనీయమన్నారు. శివ యాడ్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సలహాదారుడు దుబ్బాక వెంకట్‌రెడ్డి, ట్రస్టు ప్రతినిధులు యస్మిత్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మనోహర్

**ప్రజాపక్షం/గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మేజర్ గ్రామ పంచాయతీ చెల్పూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ పర్సిడెంట్ గా పెరుక మనోహర్ ను నాయకులు కావటి రవీందర్, సూరినేని సంపత్ రావు, మలహాళ్లరావ్, పిన్నింటి మాధవ్ రావు, భైరగోని తిరుపతి, జెట్టి కనకరాజు, తీగల శ్రీకాంత్, ధారకొండ శంకర్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు సమక్షంలో ఏనుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెరుక మనోహర్ మాట్లాడుతూ, నాపై నమ్మకం తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన పెద్ద లకు కృతజ్ఞతలు తెలియజేసారు.



## అంబులెన్స్ లోనే ప్రసవం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండల కేంద్రంలో బీహార్ చెందిన మనిషేదేవ్ అనే మహిళా కు పురటి నొప్పులు రావడం తో 108 సిబ్బంది కి సమాచారం అందించారు. స్థానిక ఆశ వర్కర్ల సహాయంతో మహిళా ను హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గ మధ్యలో నొప్పులు రావడం జరిగింది. అంబులెన్సు సిబ్బంది ఈఎంటి స్వామి ప్రసవం చెయ్యగా ఆడ బిడ్డ కు జన్మనివ్వడం జరిగింది. తల్లి బిడ్డ ను ప్రగతిధర్మారం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా వైద్యులు పరిలించి తల్లి బిడ్డ క్షేమంగా వున్నారు అని వైద్యులు తెలిపారు. పైలట్ సురేష్ ఆశ వర్కర్లు లక్ష్మి, గౌరీ వున్నారు.

## కల్వకుంట పెద్దమ్మ ఆలయంలో హుండీ చోరీ

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శుక్రవారం రాత్రి పెద్దమ్మ గుడి లో గుర్తు తెలియని వ్యక్తి హుండీ పగలగొట్టి అందులో ఉన్న డబ్బు, అమ్మవారి పుస్తె మట్టెలు దొంగలించినాడని ఫిర్యాదు చేయగా నిజాంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే వెంకటాపూర్, నార్లాపూర్, గ్రామాలలో కూడా ఆలయాలలో చోరీకి ప్రయత్నం జరిగింది. కానీ ఎలాంటి వస్తువులు పోలేదని గ్రామస్తులు తెలిపినారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/కొహెడ:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద బస్వాపూర్ గ్రామానికి చెందిన బండోజు గణేష్, తాడెం సారయ్య సిద్దిపేటలో పని ముగించుకొని తిరిగి బస్వాపూర్ గ్రామానికి వస్తుండగా మార్గ మధ్యలో రాంపూర్ స్టేజి వద్ద జరిగిన యాక్సిడెంట్‌లో బస్వాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందగా వారి రెండు కుటుంబాలకు మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రమాదవశాత్తు మరణించిన మృతుల నివాసమైన బస్వాపూర్ గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ తరుపున బండోజు గణేష్ కుటుంబానికి 5 లక్షల రూపాయలు, తాడెం సారయ్య కుటుంబానికి 5 లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని, బిఆర్‌ఎస్ ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, జెడ్పిటిసీలు, మాజీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, పార్టీ కార్యకర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం కలిగిన అధికారి ప్రభాకర్

**ప్రజాపక్షం/గజ్వేల్:** విధి నిర్వహణలో చిత్తశుద్ధి, అంకితభావం కలిగిన ప్రభాకర్ లాంటి అధికారులు చాలా అరుదుగా ఉంటారని పంచాయతీరాజ్ సిఇ జోగారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శనివారం వర్గల్ లో జరిగిన పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ ప్రభాకర్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు ప్రసంగించారు. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక గజ్వేల్ నియోజకవర్గంలో విధి నిర్వహణ అంత సులభం కాదని, అయితే ప్రజలకు ఉపయుక్తమైన పనులకు ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం ప్రజా సంబంధాలను కలిగి ఉన్న ప్రభాకర్ నాణ్యతతో కూడిన పనులు చేపట్టి ప్రజల మెప్పు పొందినట్లు స్పష్టం చేశారు. డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యత ఇస్తూ డిప్యూటీ ఈఈ ప్రభాకర్ చక్కటి అధికారిగా పేరు తెచ్చుకున్నట్లు తెలిపారు. కాగా మొదటగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్



రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, పంచాయతీరాజ్ సిఇ జోగారెడ్డి, ఎస్సీ నరేందర్ రెడ్డి, ఈఈ చిరంజీవి చారి, తహసిల్దార్లు రఘువీర్ రెడ్డి, ఆరిఫా, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంపీడీవో మచ్చేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ హారిత, ఆయా మండలాల మాజీ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, నేతలు లతా రమేష్ గౌడ్, నిమ్మ రంగారెడ్డి, మోహన్, బాలు యాదవ్, విద్యా కుమార్, రామచంద్రం యాదవ్, అర్జున్ గౌడ్, సింగం సత్తయ్య, బాల్రెడ్డి, పోచయ్య, వర్గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు.

## వీక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నంద గోకుల్, కల్వకుంట గ్రామాలలో శనివారం రోజున మండల వ్యవసాయ శాఖ అధ్యక్షత కృషి విజ్ఞాన కేంద్రం మెదక్ వారి అద్వర్యంలో వీక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చిన్న బాబు నాయక్ ఖరీఫ్ పంటల నిర్వహణ పద్ధతుల గురించి వివరించారు.నీటి నిర్వహణ పద్ధతుల తెగులు నిర్వహణ గురించి శాస్త్రవేత్త డాక్టర్ జేసుదాస్ వివరించారు. కెవికె తునికి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ రైతుల ప్రయోజనం కోసం వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. వ్యవసాయం గురించి సకాలంలో సమాచారం



కోసం కిసాన్ సారథి పోర్టల్ గురించి కూడా తెలియజేశారు. ఖరీఫ్ సీజన్ కోసం పత్తి, వరి, పంటల నిర్వహణ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఏఈఓ లు శ్రీలత, మౌనిక, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఎఫ్‌పిఓ సిఈఓ సురేష్, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడొద్దు

### ఐసిఎఆర్ శాస్త్రవేత్త డాక్టర్ పాపారావు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడొద్దని ఐసీఎఆర్ శాస్త్రవేత్త డాక్టర్ పాపారావు, ఐఐఆర్‌ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రసన్న, తునికి శాస్త్రవేత్త శ్రీనివాస్ లు సూచించారు. శనివారం పావన్నపేట మండలం మల్లంపేట లో వికసిత కృషి సంకల్పఅభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మే 29 నుండి జూన్ 12 వరకు వివిధ గ్రామాల్లో అవగాహన నదస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, నారు వేసే ముందు విత్తన శుద్ధి కోసం కార్బండిజం, వాడాలని అన్నారు. అలాగే రసాయనిక ఎరువులు తగ్గించి, సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడాలన్నారు. రసాయనిక ఎరువులు ఎకరానికి 48 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాషియం మాత్రమే వాడాలని సూచించారు. వరి నాబే ముందు



వేర్లను జీవన ఎరువుల మిశ్రమంలో 15 నుంచి 20 నిమిషాల పాటు ముంచి నాటు వేయాలని కోరారు. వరి పంటలో అధిక దిగుబడి నిచ్చే నన్న రకాలైన కేఎన్‌ఎం 1638, ఆర్‌ఎన్‌ఆర్ 15048, బిపిటి 5904,దొడ్డు రకాలైన జేజిఎల్ 24423,ఆర్‌ఎస్‌ఆర్ 28361. కేఎన్ ఎం 118 రకాలు వాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమాధురి, ఏఇఓలు జనార్ధన్, రజిత, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజం

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజమని, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు ఎస్ఐలు విఠల్, సుదర్శన్, ఎ.ఎస్.ఐ రాజేందర్ రెడ్డి, విలియం కన్వెల్కర్ లను పదవి విరమణ సందర్భంగా వీడ్కోలిచ్చి జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ పలికారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విఠల్ ఎస్ఐ. 1983, సుదర్శన్, ఎస్.ఐ 1985, రాజేందర్ రెడ్డి ఎ.ఎస్.ఐ 1990 ,విలియం కన్వెల్కర్




ఏ.ఎస్.ఐ 1990 పోలీసు కానిస్టేబుల్స్ గా జిల్లా పోలీసు శాఖలో నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో స్టేషన్ రైటర్స్‌గా , క్రైమ్స్ డ్యూటీ లతో పాటుగా సాదారణ విధులను నిర్వహిస్తూ నక్సల్ ప్రభావిత ప్రాంతాలో సైతం సమర్థవంతంగా విధులను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ సర్వీస్, మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచలుగా పదోన్నతులు పొందుతూ సబ్ ఇన్స్పెక్టర్స్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్‌గా పదోన్నతులు పొందడం జరిగిందన్నారు. వీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిట్టైరెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని ,రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మిగిన శేష జీవితం వీరి కుటుంబంతోసంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అని వ్యాఖ్యానించారు. పోలీస్ శాఖ తరపున వీరి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావ్, ఆడ్మినిస్ట్రేటీవ్ అధికారి ఇ. కళ్యాణి, ఆపీస్ సూపరింటెండెంట్ అశోక్, లలూ నాయక్, ఇన్స్పెక్ట్ ఆర్.ఐ రామారావు, రిటైర్ట్ అవుతున్న అధికారులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని మంతుర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ హనుమాన్ దేవాలయల వద్ద ద్రజస్తంభ ప్రతిష్ఠోత్సవం శనివారం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ ప్రతిష్ట మహోత్సవంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్సు రద్దు చేస్తాం

### వ్యవసాయ శాఖ అధికారి జావాద్

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని అయా ఫర్టిలైజర్ లను మండల వ్యవసాయ శాఖ అధికారి అకస్మాత్తుగా తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే వారి లైసెన్స్ రద్దు చేసి వారిపై చర్య తీసుకుంటామని అన్నారు రైతులకు ఇచ్చిన మందులతో పాటు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు ధరల పట్టికను ప్రతి ఫర్టిలైజర్ లో ఏర్పాటు చేయాలని అన్నారు.

## పల్లెలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

### -రాష్ట్ర సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి



**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించే లక్ష్యంతో ముందుకు సాగుతోందని రాష్ట్ర సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ ఎస్ గిరిధర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజురైన లబ్దిదారులకు ప్రోసిడింగ్స్ అందజేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో పిచెర్యగడి, మన్నపూర్, అనేగుంట, గ్రామాల్లో నూతనంగా ఇళ్ల నిర్మాణానికై శనివారం గిరిధర్ రెడ్డి శంకుస్థాపన ,భూమి పూజ గావించారు. ఇదిలా ఉండగా పల్లెల్లో పండగ వాతావరణం నెలకొనగా లబ్దిదారులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, ఆర్డీఓ , రాంరెడ్డి, ఆయా మండలాల ఎంపిడిఓలు, మండలాల కాంగ్రెస్, పార్టీ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి రామలింగారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, తదతరులు పాల్గొన్నారు.

## పోగాకు ఉత్పత్తులు వాడకం ఆరోగ్యానికి హానికరం

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** పోగాకు ఉత్పత్తులు వాడకం ఆరోగ్యానికి హానికరమని సివిల్ న్యాయమూర్తి డి.వి. ఆర్ తేజో కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సివిల్ న్యాయమూర్తి మాట్లాడుతూ పోగాకు వాడడం వల్ల హైపర్ టెన్షన్ నూటికి ఆన్సర్ శ్వాసకోశ వ్యాది గుండె సంబందిత వ్యాదులు సంక్రమిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వైదా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయిత్రి దేవి, డాక్టర్ మహేందర్ రెడ్డి, పోగాకు నియంత్రణ పరివేక్షణ అధికారి విష్ణువర్దన్ రెడ్డి, డిపిఎంఓ ఎస్ ప్రతాఫ్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఈశ్వరప్ప

**ప్రజాపక్షం/పాపన్నపేట:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఈశ్వరప్ప ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షులు గోవిందు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని రామతీర్థం లో కార్యకర్తల సమక్షంలో కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షుడిగా ఈశ్వరప్ప, ప్రధాన కార్యదర్శి గా కురుమ సాయిలు, బిసి వర్గం నుండి పోచయ్య, ఎస్సీ వర్గం నుండి సంగేమ్ శేఖర్, మైనార్టీ నుండి పరిధోద్దీన్, ఎస్టీ నుండి ఎరుకల నరసయ్య, మహిళా విభాగం నుండి స్వర్ణలత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ నాయకులు షాహిద్ భాష , తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించుకుందాం

### మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ హనుమకొండ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తున్నాయని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మండి పడ్డారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మిక మాసోత్సవాల్లో భాగంగా బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్మృతివనం ఏకశిలా పార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో ధర్నా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కార్మికులు ఎదుర్కొంటోన్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతోనే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది చిరు వ్యాపారుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వేధించడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల రక్షణ కోసం నాడు చట్టం తెచ్చేలా భారత రాష్ట్ర సమితి ఎంపీలు ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ పాలనలో వీధి వ్యాపారులకు అనేక రుణాలను ఇచ్చి వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు తెచ్చిన 2014 చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, వరంగల్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక మంత్రిని కూడా నియమించకుండా ఏడాదిన్నర పాలన సాగించేసిందంటేనే కార్మికులపై వారికున్న చిత్తశుద్ధి అర్థం అవుతోందన్నారు. కార్మికులకు ఏమీ చేయని కాంగ్రెస్... భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను మాత్రం మళ్లించేసి కార్మికులను ముంచిందని మండిపడ్డారు. అసంఘటిత, సంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక,ఆర్థిక భద్రతలు కల్పించడంతో పాటు వారికి ఈఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక భవన్ కోసం కేటాయించిన 2600గజాల స్థలంలో కార్మిక భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సూచించారు. బీడీకార్మికుల పింఛను విధానంలో 2014 అనే కటాఫ్ ను ఎత్తి వేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు 26 వేల రూపాయల పింఛను అందించాలన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా జరుగు తోన్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ ఒక్క కార్మిక సంఘం..ప్రతీ కార్మికుడూ పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోగలమని, ఉద్యమాలతోనే నిరంకుశ ప్రభుత్వాల మెడలు వంచగలం అని వినయ్ భాస్కర్ పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రక రకాల ఉద్యమాలతో దూసుకుపోదామని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12,000 రూపాయల నగదు భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, నాయకులు మద్దెల శ్రీనివాస్, చంద్రమౌళి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, కార్యక్రమ కన్వీనర్ నాయిని రవి, ఎంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ, రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,జయరాం, తేలు సారంగపాణి,రఘుపతి రెడ్డి, శివ కుమార్, కాటపురపు రాజు, గారాపు రాజు, భిక్షపతి, రఘు, కృష్ణ, రాజు, ఎండి ఇస్మాయిల్, గుంజ స్వామి, కొండయ్య రవి, మా తెలంగాణ ఆటో యూనియన్, ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నాయకులు, భవన నిర్మాణ రంగ 14 రంగాల నాయకులు చిరు వ్యాపారులు,పెద్ద ఎత్తున కార్మికులు హాజరయ్యారు.

## సిఐ రఘుపతిరెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట వేమన రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట సిఐ ఎల్. రఘుపతి రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు చింతల కమలాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, వీరమల్ల మాధవ రెడ్డి, బైరి తిరుపతి రెడ్డి కె. విజేందర్ రెడ్డి, కోమల్ల గోపాల్ రెడ్డి, గోలి శ్రీనివాస్ రెడ్డి, వీరమల్ల సంజీవరెడ్డి, ఉపేందర్ రెడ్డి, బిల్లా ఇంద్రారెడ్డి, మాదుగుల మల్లారెడ్డి, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, పెరుమళ్ళ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశినేని హనుమంతరావు మృతి పట్ల ఎమ్మెల్యే కడియం తీవ్ర దిగ్భ్రాంతి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** దేశినేని హనుమంతరావులాంటి ప్రాణ స్నేహితుణ్ణి కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఆయన మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గత 35 ఏళ్లుగా నాకు అన్నివిధాలా తోడుగా నిలబడిన హనుమంతరావు ఇకలేడు అనే విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయబంధం స్నేహబంధంగా మారి, కుటుంబ బంధంగా ఎదిగి నిత్యం తన శ్రేయస్సు కోసం ఆలోచించే సన్నిహితుని మరణం తనకు వ్యక్తిగతంగా తీరనిలోటని అన్నారు. హనుమంతరావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, హనుమంత రావు ఆత్మకుశాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

### బెస్ట్ అవైలబుల్ స్కీం కింద

## ఎస్‌సి విద్యార్థులకు దరఖాస్తు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** 2025–26సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం పథకం క్రింద 1వ తరగతి,5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నరసింహస్వామి తెలిఆరు. 1వ తరగతిలో 47సీట్లు, 5వతరగతిలో 50సీట్లు కేటాయించినట్లు, షెడ్యూల్ కులాల విద్యార్థినీ విద్యార్థులు 02–06–2025 నుండి 16–06–2025 వరకూ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. పుట్టిన తేదీ ధృవపత్రం, మున్సిపల్ కార్పోరేషన్/మున్సిపల్ బోర్డు/తహసీల్దారు ద్వారా జారీ చేయబడినది, విద్యార్హత, వయస్సు 1వ తరగతికి 2019 సెప్టెంబర్ 1నుండి 2020 ఆగస్టు 31మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులని, 5వ తరగతికి 2015సెప్టెంబర్ 1నుండి 2016 ఆగస్టు31 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులని ఆయన తెలిపారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హత ఉంటుందని,దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, ఒరిజినల్ ఆదాయ సర్టిఫికెట్ (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1లక్ష 50వేలు,పట్టణప్రాంతంవారికి రూ.2లక్షలు, కుల సర్టిఫికెట్, రేషన్ కార్డు, స్టడీ సర్టిఫికెట్,నివాసం సర్టిపికెట్, ఆనాధ పిలల్లైనట్లయితే తల్లిదండరులు వివరాలు(సంబంధిత పత్రములు)జతపర్చాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారం కొరకు సమీకృత కలెక్టరేట్‌లోని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించావాల్సిందిగా నరసింహస్వామి తెలిపారు.

## గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**ప్రజాపక్షం/ఖానాపూర్:** గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నట్లు వరంగల్ జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మెర కుమారస్వామి గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అత్యుత్తమ ప్రతిభ కలిగి చదువులో మెరిట్ మార్కులు తెచ్చుకున్న గౌడ కుటుంబంలో పుట్టిన నిరుపేద విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదివేందుకు గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కృషి చేస్తుందని, జూన్ 1న గోపా హన్మకొండ, వరంగల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్మీడియట్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీవిద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డులను అందించి ప్రోత్సహించడమే లక్ష్యంగా గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు గౌడ ప్రతిభా పురస్కారాల ప్రోగ్రాం కన్వీనర్ వడ్డకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే తపన ఉండి కడు పేదరికంలో చదవలేని స్థితిలో ఉన్న విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే సంకల్పంతో గత 15 ఏళ్లుగా గోపా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న గౌడల ఆధ్వర్యంలో గౌడ విద్యార్థినీవిద్యార్థులను టెన్త్‌లో 600 మార్కులకుగాను 550 మార్కుల పైగా ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకుగాను 950 మార్కులపైన వచ్చిన విద్యార్థులను గుర్తించి, పై చదువులకు ప్రోత్సహించడానికి గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కార్ అవార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం ఉ॥10 గంటలకు హన్మకొండలోని హంటర్ రోడ్డులోగల గౌడ హాస్టల్ నందు గౌడప్రతిభ పురస్కార్ అవార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, మంత్రి కొండా సురేఖ, ఎంపి కడియం కావ్య, పశ్చిమ ఎంఎల్‌ఏ నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎంఎల్‌ఏ కెఆర్ నాగరాజు, గోపా రాష్ట్ర, ఉమ్మడి జిల్లా బాధ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## పొగాకు వాడకానికి దూరంగా ఉండాలి

### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** పొగాకు వాడకానికి దూరంగా ఉండాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ సూచించారు. ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా పొగాకు నిరోధక అవగాహన కార్యక్రమాన్ని న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణ దేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రిబ్యునల్ కోర్ట్ న్యాయమూర్తి నారాయణ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయ మూర్తులు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస శ్రీధర్, హనుమకొండ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ శ్రీనివాస్, పల్మనాలజిస్ట్ డాక్టర్ పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా అనేక విధాలుగా చెడుగా ప్రభావితం చేస్తుంది అని తెలిపారు. పొగాకు వినియోగదారులలో అవగాహన కల్పించడం, దానిని మానేయడానికి తగిన కారణాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. పొగాకు కోరికను అధిగమించడానికి తన దృష్టి మరల్చుకుని పొగ రహిత ప్రాంతానికి వెళ్లడం, వ్యాయామం ఒత్తిడిని తగ్గించడానికి యోగా, సంగీతం వంటి ప్రత్యామ్నాయ సడలింపు పద్ధతులను ప్రయత్నించాలని సూచించారు. హనుమకొండ ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పొగాకు వినియోగం వలన కలిగే చెడు ప్రభావాలను వివరించారు. పొగాకు వాడకం గుండె, ఊపిరితిత్తులను ప్రభావితం చేసే వ్యాధులకు దారితీస్తుందని, ధూమపానం గుండెపోటులకు ప్రధాన ప్రమాద కారకంగా ఉంటుంది కనుక పొగాకు కు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ముఖ్యంగా యువత పొగాకునకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరితో న్యాయమూర్తులు పొగాకు రహిత ప్రతిజ్ఞ ను చేపించడం జరిగింది.


## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు

### డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ప్రతినిధి:** ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టని, ప్రభుత్వం ఉత్తర్వులు తక్షణమే విరమించుకోవాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెల్లుట్ల భాస్కర్, తునికి దేవేందర్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని వారు ప్రశ్నించారు. వేసవికాలమంతా ఉపాధ్యాయులకు, అధికారులకు శిక్షణ, బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశ్యంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. పిఎస్‌లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉండాల్సి ఉండగా పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు, 60మంది విద్యార్థుల వరకూ ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయమని, అసంబంద్ధమన్నారు. 1నుండి 5వ తరగతులకు 18సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యాబోధన చేయగలుగుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి విద్యారంగానికి బడ్జెట్‌ను పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## పలు వేడుకల్లో ఎమ్మెల్యే చింతాప్రభాకర్

### నూతన గృహ ప్రవేశ వేడుకల్లో



**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయుకులు నాగేష్, నూతన గృహప్రవేశ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. వీరు గృహప్రవేశ సందర్బంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించి పూల మాలతో సత్కరించారు. కార్యక్రమంలో కొండాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### పద్మశాలీ సంఘం భవన ప్రారంభం



**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** పద్మశాలి సంఘం భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శనివారం నాడు ఇస్మాయిఖాన్ పేటలో ప్రారంభించారు. ఈ సందర్బంగా పద్మశాలి సంఘం వారు ఎమ్మెల్యేను సన్మానించారు. ఆ సంఘం భవానికి అదనంగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తన వంతు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్గి పెట్టలో చీరలు నేసి రాజులను మెప్పించిన చరిత్ర పద్మశాలీలకు ఉందన్నారు. గత ప్రభుత్వంలో కుల సంఘాలను ఆదరిస్తూ వారికి కావలసిన అన్ని రకాల కమ్యూనిటీ భవనాలకు కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, సుదీర్‌రెడ్డి, జీవి శ్రీనివాస్,విఠల్, శ్రీదర్‌రెడ్డి, మల్లేశం, పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

### సిఎంఆర్ఎప్ చెక్కుల పంపిణీ

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాస ఆవరణంలో సీఎంఆర్ చెక్కులను పంఫిణి చేశారు. సదాశివపేట మండలం 22 సదాశివపేట టౌన్ 12 మొత్తం 34 మందికి రూ. 9,06,000 విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే చింతాప్రభాకర్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు అంజనేయులు, సుదీర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్; పట్టణ కార్యదర్శి వీరేశం, విద్యాసాగర్ రెడ్డి, ఖలీం పాటిల్ నజీర్, నరేష్,సాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



**ప్రజాపక్షం/కొండపాక:** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పునర్నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శనివారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వహకులు తన్నీరు హరీష్ రావుకి ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించి ఎల్లమ్మ తల్లి ప్రతిమను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.ప్రతి ఒక్కరు మన సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని కోరారు.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.బిఆర్ఎస్ హాయంలో ఈ ఎల్లమ్మ దేవాలయానికి 20 లక్షలు మంజూరు చేయ్యడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం గౌడ కులస్తుల అభ్యున్నతి ఎంతో కృషి చేసిందని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తుల అభ్యున్నతి విస్మరిస్తుందన్నారు.కేసీఆర్ లేని లోటు రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి దేవి రవీందర్, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సుద్గుణ రవీందర్, కొండపాక సిఎసిఎస్ చైర్మన్ పిప్మ అమరేందర్, కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, మాజీ సర్పంచులు పూలోజి కిరణ్ కుమార్, బచ్చలి మహిపాల్, రెడ్డమైన కనకయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లం అయిలయ్య, గౌటి సంపత్, కొంతం రాజు, గౌడ సంఘం ఉన్నారు.

## అమానుషత్వానికి ఇదే పరికాష్ట!

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** పటాన్ చెరు పట్టణం ఇంద్రేశం వద్ద గుప్తా హిల్స్ సమీపంలో చోటుచేసుకున్న విషాదకర ఘటన మనిషి క్రూరతను మళ్లీ ఒకసారి ప్రపంచానికి చాటింది. ఒక అభాగ్య చిన్నారి ఇంకా జన్మించక ముందే పూర్తిగా అవయాలు అభివృద్ధి చెందకముందే రోడ్డుపై విసిరివేయబడింది. కనీస మానవత్వం లేకుండా ఒక అమాయక జీవాన్ని నిర్ధాక్షణ్యంగా తృజించిన ఈ హృదయవిచారక సంఘటన స్థానికులకు కుదిపివేసింది. స్థానికలు సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత శిశువును పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోరెన్సిక్స్ నిపుణుల సహకారంతో విచారణ కొనసాగుతుండగా ఎండిఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి అంత్యక్రియలు నిర్వహించబడ్డాయి. ఇది కనీస మానవతా గౌరవానికి నిలువెత్తు నిదర్శనం ఇలాంటి సంఘటనలు సమాజాన్ని మేల్కొనేలా చేయాలని ఇద వ్యక్తిగతంగా కాక మన మొత్తం వ్యవస్థపై మచ్చగా మిగులుతుంది. మహిళలసమస్యలు అభద్రతలు సామాజిక ఒత్తిళ్లు, ఇవన్నీ మూలకారణాపై సమగ్ర అవగాహన అవసరం

## సంక్షేమ పథకాలు పేదవారికా? పార్టీ కార్యకర్తలకేనా?



**ప్రజాపక్షం/కొహెడః** ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం రుణాలు అర్హులైన పేదవారికా? పార్టీ కార్యకర్తలకేనా? అని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ మాజీ కొహెడ ఎంపీటీసీ ఖమ్మం వేంకటేశం స్వరూప అన్నారు.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో రెండు ఒక్కటే మార్గంలో నడుస్తున్నాయని తేటతెల్లం అయ్యిందన్నారు.రాష్ట్ర రవాణాశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిజమైన అర్హులను ఎంపిక చేసి పథకాలను ఇస్తున్నారని ఇది ప్రజా ప్రభుత్వం అని చెబుతుంటే , కొహెడ మండలంలోని 27 గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరంగానే లబ్ధిదారుల ఎంపిక కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేపట్టడం అర్హులైన పేదలకు మొండిచేయి చూపి పేదలను పేదలుగానే వదిలేయడం ఎంతవరకు సమంజసం అవుతుందో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించి లబ్ధిదారుల ఎంపికపై పునఃసమీక్ష చేయాలని కోరారు.

## పైవేట్ బడి వద్దు.. సర్కార్ బడి ముద్దు



**ప్రజాపక్షం/కొండపాక:** ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.మండలంలోని ముద్దాపూర్ గ్రామంలో శనివారం గ్రామసభ జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, యూనిఫార్మ్స్, మధ్యాహ్న భోజనం లాంటివి అందిస్తుందని, నాణ్యమైన విద్య ఉపాధ్యాయులచే అందుతుందని ప్రైవేటుకు కంటే ధీటుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని సూచించారు.ప్రైవేటు వెళ్లే వారంతా తమ డబ్బును వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీకాంత్‌రెడ్డి, పంచాయ తీ కార్యదర్శి సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు మమత, పాల్గొన్నారు.

## పేదలను సంపన్నులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

*** గజ్వేల్ మాజీ ఎంఎల్ఏ నర్సారెడ్డి**

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పేదలను సంపన్నులుగా చేసేందుకు కాంగ్రెసు ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని గజ్వేల్ మాజీ ఎంఎల్ఏ తూంకుంటా నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండలంలోని మాందాపూర్‌లోని రేషన్ దుకాణాంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా పేదలకు ఇస్తామన్న సన్న బియ్యం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అలాంటి నాయకులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. ప్రజల పక్షాన నిలబడే అధికార కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళల ప్రజల అండదండాలుండాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీని బలపరిచి అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మాజీ మండల కోఅప్షన్ మునీర్, మాజీ ఎంపిటిసిలు మహేందర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మహేందర్ రెడ్డి,నాయకులు కరుణాకర్, రమేష్, వెంకట్‌నర్సింహా రెడ్డి,రాము, నరేష్, ఐలయ్య, పెద్దిరాజు, రామచంద్రం, ఎల్లేశం, ఇస్తారి,నారాయణ,యాదగిరి,కనకయ్య, డ్వాక్ర మహిళలు స్వప్న, లలిత,రేణుక, లక్ష్మి ,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు 30,30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్**

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో నెల రోజుల పాటు 30,30 (ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు (జూన్1వ తేది నుండి 30 వరకు ) జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు ప్రజా,ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు , ర్యాలీలు ,పబ్లిక్ మీటింగ్స్ ,సభలు ,సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాదనానికి నష్టం కల్గించే ఏలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిధిలు వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబందిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## మునిదేవునిపల్లిలో జైబాపు.. జైభీమ్ జై సంవిదాన్ ర్యాలీ

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి**




**ప్రజాఫక్షం/కొండాపూర్ :** అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకే బిజేపి కుట్రలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి అన్నారు. కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లిలో ఈ సందర్బంగా అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జై బాపు ,జై భీమ్ ,జై సంవిదాన్ ర్యాలీని శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు యూత్ కాంగ్రెస్ నాయకులు రామచందర్ ,నవీన్, రమేష్, గురుస్వామి, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**- టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**



**ప్రజాఫక్షం/కొండాపూర్ :** మండల పరిధిలోని ఎదురు గూడెం గ్రామంలో వినాయక విగ్రహ ప్రతిస్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గొల్లపల్లి పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఎదురు గూడెం వాస్తవ్యులు కార్తీక్ రెడ్డి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వారి ఆద్వర్యంలో గణపతి పూజ హోమం, వినాయక విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నేడు తిగుల్‌కు హరీష్‌రావు రాక

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు రానున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తిగుల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణతో పాటు పార్టీ కార్యాలయం భవనం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కొనసాగుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ శతాబ్ది వేడుకలు



ప్రజాపక్షం / ఎడపల్లి :

ఎడపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ శతాబ్ది వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలు ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రొత్సహించడం లక్ష్యంగా నిర్వహించబడుతున్నాయని యోగా శిక్షకులు అశోక్, స్రవంతి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా శిక్షకులు ఆసనాలు ప్రాణాయామం, ధ్యానం వంటి వివిధ యోగా పద్ధతుల గురించి వివరించారు. గత నెల 27 నుంచి ఈ నెల 21 వరకు 25రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా యోగా యొక్క ఆరోగ్య ప్రయోజనాలు, శారీరక, మానసిక శ్రేయస్సుపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని, యోగా అనేది పురాతన భారతీయ సంప్రదాయం మనకు అందించిన అమూల్యమైన బహుమతి అని అన్నారు. ఇది శరీరం, మనస్సు, ఆత్మల మధ్య ఐక్యతను సాధించడానికి సహాయపడుతుందని, ఆధునిక జీవనశైలి వల్ల కలిగే ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం పొందడానికి యోగా ఒక గొప్ప సాధనంగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఈ వేడుకలు ప్రజల్లో యోగా పట్ల ఆసక్తిని పెంచి, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకునేలా ప్రొత్సహిస్తాయని శిక్షకులు, పిహెచ్‌సి వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలు తెలుసుకొని, ఆరోగ్యవంతమైన ఆనందకరమైన జీవితాన్ని గడుపుతారని వైద్యులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి, ఆయుర్వేద వైద్యులు వెంకటేష్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు యువకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టం సవరణపై ముస్లిల నిరసన

ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలో ముస్లీం మతపెద్దలు, నాయకులు వక్ఫ్ చట్టం సవరణపై పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నిరసన చేపట్టారు. జాతీయ జెండాలతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ముస్లీం మతపెద్దలు నాయకులు మాట్లాడుతూ ముస్లీంల ఆస్తుల రక్షణకై దేశ వ్యాప్తంగా మరింత గళమెత్తనుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాజ్ ఆలీ, సయ్యద్, మహమ్మద్ ఫయాజ్ అహ్మద్, మత పెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీకి రంగం సిద్ధం

ప్రజాపక్షం/బోధన్ : సాలూరా మండలంలో 95శాతం ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజూష ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్య మొదటి రోజు పాఠశాల ప్రారంభం రోజు నుంచి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు.

# సన్నాల సాగుకై రైతుల సమాలోచన



ప్రజాపక్షం / నందిపేట్ : ప్రభుత్వం సన్నాలకు బోనస్‌గా 500 రూపాయలు ఇస్తామని చెప్పి ఈ రబీ సీజన్‌లో ఇంతవరకు ఇవ్వకపోవడంతో రైతులు ఆలోచనలో పడ్డారు. గత ఖరీఫ్‌లో పంట పైసలు వచ్చిన రెండురోజులకే బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమచేసింది. అప్పుడు రైతులు సంతోషం వ్యక్తం చేస్తు మొన్న యాసంగి ఎక్కువ విస్తీర్ణంలో సన్నాలు వేశారు. కానీ పంట అమ్ముడుపోయి నెలరోజులు అవుతున్నా ఇంతవరకు బోనస్ జాడలేదు. మంత్రులు బోనస్ ఇస్తామని పదే పదే చెప్పినా డబ్బుల జాడలేదు. అందుకే వరి సన్నాలు వేయాలా వద్దా ఆలోచనలో పడ్డారు. జిల్లాలో 5.36 లక్షల ఎకరాల సాగు భూమి ఉంటే ఇందులో చాలా మంది రైతులు సన్నాలే నారుపోశారు. బోధన్, బాన్సువాడ ఏరియాలో కొందరు రైతులు నాట్లు కూడా వేస్తున్నారు. ప్రభుత్వం బోనస్ ఇవ్వకున్నా బయట మార్కెట్లో అమ్ముకోవచ్చని ధైర్యం చేసి నాట్లు వేస్తున్నారు. ఇంకొన్ని మండలాల్లో రైతులు సమాలోచనలో పడ్డారు. సన్నాల కంటె దొడ్డు రకం వడ్లు దిగుబడి ఎక్కువ వస్తుంది, ఆ వైపు మొగ్గు చూపాల అన్న మీమాంసలో ఉన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం ఏ రకం వేయాలని రైతులు సందిగ్ధం ఉన్నారు. పోయిన ఖరీఫ్‌లో సన్నాలకు క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వడం వల్ల ఒక్క మన జిల్లాలోనే అదనంగా 250 కోట్ల రూపాయలు చెల్లించింది. అందుకే ప్రభుత్వం ఆలోచనలో పడ్డట్టు తెలుస్తుంది. రైతులు ఆశతో ఉన్న ఈ ఖరీఫ్‌లో సన్నాలు వేసేందుకే ముందుకు వస్తున్నట్టు విత్తనాల కొనుగోళ్లు చెబుతున్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకున్నా మార్కెట్లో సన్నాలకు డిమాండ్ ఉందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం నుంచి బోనస్ ప్రకటన కాస్త ఆలస్యం కావచ్చని వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల వద్ద
## 163 బిఎన్ఎస్ఎస్ అమలు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల సందర్భంగా జూన్ 3వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పరీక్షా కేంద్రాల సమీపంలో అండర్ సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయబడుతుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడరాదని, నిషేదిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద తిరుగవద్దని సూచించారు. పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్సు సెంటర్‌లను జూన్ 03 నుంచి జూన్ 13 వ తేదీ ఉదయం 8 గం॥ నుండి మధ్యాహ్నం 1 గం॥ వరకు మూసి ఉంచాలన్నారు. ఈ నిషేధిత ఉత్తర్వులు నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరి ధిలో జూన్ 3 నుంచి 13 వరకు అమలులో ఉంటాయని, కావున ప్రజలు గమనించి నిషేదిత ఆజ్ఞలు ఉల్లంఘించకుండా ఉండాలని తెలిపారు.

### సాయిబాబా ఆలయంలో
## ముగిసిన అన్నదాన కార్యక్రమం

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పేదలకు, వృద్ధులకు సాయిబాబా ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమం శనివారంతో ముగిసింది. నెలరోజుల పాటు నిరాటంకంగా కొన సాగింది. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ.. పేదవారికి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ప్రతి సంవత్సరం మే నెలలో నెలరోజుల పాటు నిర్వహిస్తామన్నారు. అన్నదానం చేయడమనేది తనకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు. బాబా ఆశీస్సులు తనపై ఉన్నందున ఇంతటి మహాత్కార్యం చేపట్టేందుకు అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎల్లవేళలా ముందుంటామన్నారు. ప్రతి గురువారం ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం కొనసాగుతూ ఉంటుందన్నారు. ముగ్గింపు కార్యక్రమానికి హాజరైన జడ్పీ మాజీ ఛైర్మన్ రజిత యాదవ్, ఎడపల్లి ఎంపీడీఓ మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వారిని ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మన్మోహన్ శాస్త్రీ, మాజీ సర్పంచ్ నాయుడు శంకర్, సెక్రెటరీ భాస్కర్ పాల్గొన్నారు.

### పాండురంగ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే
## బిగాల దంపతుల పూజలు



ప్రజాపక్షం/మాక్లూర్ : మాక్లూర్ మండల కేంద్రంలో శ్రీపాండు రంగ స్వామి ఆలయ ద్వితీయ వార్షి కోత్సవం సందర్భంగా సతీ సమేతంగా ప్రత్యేక పూజలు మాజీ ఎమ్మెల్యే దంపతులు బిగాల గణేష్ నిర్వహించారు. మ ఆక్లూర్‌లో 2023లో బిగాల గణేష్ నిర్మించిన శ్రీ పాండురంగ స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ వీరహనుమాన్ ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వేదపండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణులకు గోదానం ఇచ్చారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదం, అన్నప్రసాదం అందజేశారు. 25వ వివాహ వార్సికోత్సవం సందర్భంగా వన వ్యవసాయ క్షేత్రంలో ఏకబిలం, కొబ్బరిమొక్కలను నాటారు.

## హనుమాన్ మందిరంలో అన్నదానం

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల అతి పురాతన హనుమాన్ మందిరం బాగుల హనుమాన్ మందిరంలో శనివారం అన్నదానం చేశారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హనుమాన్ భక్తులు తెలిపారు. పురాతన హనుమాన్ మందిరానికి ప్రతి శనివారం అనేక మంది భక్తులు వచ్చి వారి వారి మొక్కులు తీర్చుకుంటున్నారన్నారు.

## బడా భీమ్‌గల్‌లో రెండు ఇళ్ళల్లో చోరీ

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండలంలోని బడా భీమ్‌గల్‌లో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు రెండిళ్ళో చోరీకి పాల్పడ్డ ఘటన చోటుచేసుకుంది.ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాళ్లగడ్డ నర్సు తన ఇంటికి తాళంవేసి కోడుకు ఇంట్లో పడుకోంది, ఇంటికి తాళం ఉండటంతో దోంగలు చోరబడి ఇరవై వేల నగదు దోంగిలించారు.అదే గ్రామానికి చేందిన గున్నాల ఉమా ఇంట్లో చోరబడి పదివేల నగదును దోంగిలించారు.ఇరువురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

### రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో
## కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ తరపున రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ప్రారంభించగా రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు వివిధ శాఖలకు చెందిన సుమారు 60 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. తలసేమియా పేషెంట్ల కోసం రక్తదానం శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమణ్‌రెడ్డి, ప్రశాంత్, మహేష్, శ్రీనివాస్, రెడ్‌క్రాస్ బాధ్యులు ఆంజనేయులు, రాజశేఖర్ పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్
## బిల్లులు వెంటనే విడుదల చేయాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లోని బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రధాన కార్యదర్శి చక్రపాణి డిమాండ్ చేశారు. శనివారం ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు సుమారు 5 కోట్ల బకాయి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం గత 9, 10 తరగతులు అదేవిధంగా కోడిగుడ్ల బిల్లు రూ. 2 వేలు దానికి సంబంధించి బడ్జెట్ రిలీజ్ చేసి డబ్బులు లేక ఆపమన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయలని లేని పక్షంలో జూన్ 9న కలెక్టర్ కార్యాలయం ముట్టడి ఛలో నిజామాబాద్ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి హన్మాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు రమ్య పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకణాల్లో వ్యవసాయ,పోలీస్ శాఖా అధికారులు శనివారం నాడు ఉమ్మడి తనిఖీలు నిర్వహించారు.త్వరలో వ్యవసాయ పనులు ప్రారంబం కానున్న నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో స్టాకు,రిజిస్టారులను పరిశీలించారు. ఈ సందర్భగా అధికారలు మాట్లాడుతు విత్తనాలను విడిగా అమ్మవద్దని కేవలం ప్యాకేట్లలో మాత్రమే విక్రమించాలన్నారు.నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల కేసులు నమోదు చేస్తామని,ఎప్పటికప్పుడు స్టాక వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి లావన్య,ఎస్ఐ మహేష సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## దాబాలపై ఆకస్మిక దాడులు

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లో నడుస్తున్న దాబా, హోటల్, రెస్టారెంట్‌లపై శనివారం పోలీసు, అటవీశాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాబాలో కుందేల్ళు, దుప్పులు, నెమళ్ళు కోసం వండితే శిక్షకు చర్యలు ఉంటాయని వారు తెలిపారు. జంతువులకు హాని చేయవద్దని, నాన్ బెయిలెబుల్ కేసులుఉంటాయని హెచ్చరిస్తు యజమానులకు నోటీసులు ఇచ్చారు. నిలువ ఉన్న మాంసంను పరిశీలించి వారికి అవగాహన కల్పించారు. ఈ దాడులలో నందిపేట్ ఎస్ఐ చిరంజీవి, అటవీ శాఖ డిప్యూటి రెంజర్ సుధాకర్, రణ్వీర్, ఉత్తమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.